Singers: Sunitha, Mallikarjuna Music Director: Mani Sharma

నీ నవ్వుల తెల్లదనాన్ని నాగమల్లి అప్పడిగింది ఇవ్వద్దు ఇవ్వద్దు ఇవ్వద్దు

నీ పెదవుల ఎర్రదనాన్ని గోరింటాకే అరువడిగింది ఇవ్వద్దు ఇవ్వద్దు ఇవ్వద్దు

నీ కోకను సీతాకోక నీ పలుకులు చిలకల మూక నీ చూపును చంద్రలేఖ నీ పొంగును ఏరువాక

బదులిమ్మంటూ బతిమాలాయి ఇవ్వద్దు ఇవ్వద్దు ఇవ్వద్దు అసలివ్వద్దు ఇవ్వద్దు ఇవ్వద్దు

||నీ నవ్వుల||

నీ బుగ్గల్లోని సిగ్గులు కొన్ని మొగ్గలకైనా ఇవ్వద్దు / నా వైపే మొగ్గిన నీకైతే అవి మొత్తం ఇవ్వచ్చు

నీ బాసల్లోని తియ్యదనాన్ని తెలుగు భాషకే ఇవ్వద్దు / నా కోసం వేచే నీకైతే అది రాశిగా ఇవ్వచ్చు

భక్తీ శ్రద్ధ ఏదైనా భగవంతునికే ఇవ్వద్దు ||2|| నీకే మొక్కే నాకే ఇవ్వచ్చు

|| నీ నవ్వుల ||

నీ అందం పొగిడే అవకాశాన్ని కవులకు సైతం ఇవ్వద్దు / మరి నాకై పుట్టిన నీకైతే అది పూర్తిగ ఇవ్వచ్చు

నీ భారం మోసే అదృష్టాన్నే భూమికి సైతం ఇవ్వద్దు / నేనంటే మెచ్చిన నీకైతే అది వెంటనే ఇవ్వచ్చు

నిను హత్తుకుపోయే భాగ్యాన్ని నీ దుస్తులకైనా ఇవ్వద్దు ||2|| నీకై బ్రతికే నాకే ఇవ్వచ్చు

||నీ నవ్వుల||

నా వాకిట ముగ్గులు నీకే నా దోసిట మల్లెలు నీకే నా పాపిట వెలుగులు నికే నా మాపటి మెరుపులు నీకే

ప్రాయం ప్రాణం ప్రణయం నీకే ఇచ్చేస్తా ఇచ్చేస్తా ఇచ్చేస్తా బదులిచ్చేస్తా ఇచ్చేస్తా ఇచ్చేస్తా ఇచ్చేస్తా

www.telugulyrics.org